ప్రజాశక్తి
మంగళవారం 20 మే 2025 · 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సుందరయ్య జీవితం ఆదర్శం

- వర్ధంతిలో సిపిఎం, ప్రజా సంఘాల నేతలు
- ఉమ్మడి కృష్ణాజిల్లావ్యాప్తంగా ఘన నివాళులు
- అల్పాహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజల హృదయాల్లో పుచ్చలపల్లి సుందరయ్య చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు నేతలు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పార్లమెంటులో తొలి ప్రతిపక్ష నేత, స్వాతంత్ర సమరయోధుడు, వీర తెలంగాణ విప్లవ పోరాట రథసారథి, సిపిఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో వాడవాడలా ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అల్పాహారం, పండ్లు, మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని కొనియాడారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి బీజం వేశారని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విద్యార్థి దశలోనే తిరుగుబాటు జెండా ఎగరవేశారని, నైజాం నవాబుకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ విప్లవ పోరాటానికి సారధ్యం వహించారని గుర్తుచేశారు. పోరాటయోధుడిగాను, మరోవైపు పార్లమెంట్లో తొలి ప్రతిపక్ష నేతగానూ ప్రజలకు సేవలందించారని చెప్పారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం స్థాపనకు 8 దశాబ్దాల క్రితమే ప్రణాళిక రూపొందించి ప్రజల ముందుంచారన్నారు. ఈ

విజయవాడ గన్నవరుపేటలో మజ్జిగ పంపిణీ చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్

కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

గన్నవరంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

బిబిఎ, ఐలు ఏర్పాటు చేసిన సుందరయ్య వర్ధంతి సభలో మాట్లాడుతున్న సినీ దర్శక నిర్మాత డాక్టర్ తమ్మారెడ్డి భరద్వాజ

ఆదర్శ నేత సుందరయ్య

- సినీ దర్శక నిర్మాత డాక్టర్ తమ్మారెడ్డి భరద్వాజ
- బార్ హాలులో బిబిఎ, ఐలు ఆధ్వర్యాన వర్ధంతి సభ

(పూర్తి వివరాలు 8వ పేజీలో)

తిరువూరులో వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య తోపులాట దృశ్యం

తిరువూరులో ఉద్రిక్తత

- టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య తోపులాట
- వైసిపి కౌన్సిలర్లను అడ్డుకున్న టిడిపి నేతలు
- నేటికి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వైసిపి ఫిర్యాదు

నామినేషన్ అందిస్తున్న రేగళ్ల

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక ఉద్రిక్తతకు దారితీసింది. చైర్మన్ ఎన్నికలో పాల్గొనేందుకు వెళుతున్న వైసిపి కౌన్సిలర్లను టిడిపి నాయకులు, ఆ పార్టీ శ్రేణులు అడ్డగించడంతో ఎన్నిక నిలిచిపోయింది. కోరం లేకపోవడంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి, తిరువూరు ఆర్‌డిఒ మాధురి ప్రకటించారు. ఎన్నిక వ్యవహారానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక కౌన్సిల్ సమావేశం హాల్లో ఎన్నికల అధికారి మాధరీ సోమవారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తిరువూరు కౌన్సిల్‌కు మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వైసిపి నుండి చైర్మన్ అభ్యర్థిగా 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ నామినేషన్ పత్రాన్ని ఆ పార్టీకి చెందిన లీగల్ సెల్ కన్వీనర్ రేగళ్ల మోహన్ రెడ్డి అందజేశారు. టిడిపికి చెందిన ముగ్గురు సభ్యులు, వైసిపి నుండి గెలిచి టిడిపి జెండా కప్పుకుని వెళ్లిన ఇద్దరుతోపాటు మరో ఇద్దరు సభ్యులు మొత్తం ఏడుగురు కౌన్సిలర్లు సమావేశం హాల్లోకి వెళ్లారు. మిగిలిన 13 మంది వైసిపి సభ్యుల్లో ఒకరు అమెరికాలో ఉండగా, మిగిలిన 12 మంది సభ్యులు చైర్మన్ ఎన్నికకు హాజరయ్యేందుకు ఆపార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ, నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్, వైసిపి నాయకులు షేక్ ఆసిఫ్‌తో కలిసి 9.30 గంటల సమయంలో వెళ్తుండగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు

(మిగతా 2లో)

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

డిఆర్‌వో లక్ష్మీ నరసింహం

ప్రజాశక్తి - విజయవాడ : అర్జీదారుడు సంతప్తి చెందేలా స్పష్టమైన సమాచారంతో ఆర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్-పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా డిఆర్‌వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఎయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరసరఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆర్‌డిఎ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపిడిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించారు. వీటిలో 25 అర్జీలను స్వయంగాను, 38 అర్జీలను ఆన్‌లైన్ ద్వారాను స్వీకరించినట్లు తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఒ లక్ష్మీనరసింహం

29 వరకు మాజీ ఎంఎల్ఎ వంశీకి రిమాండ్

ప్రజాశక్తి - గన్నవరం

నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో గన్నవరం మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్‌ను సోమవారం పోలీసులు నూజివీడు కోర్టులో హాజరుపరిచారు. వంశీతోపాటు ఓలుపల్లి మోహన రంగారావును కోర్టులో హాజరు పరిచారు. నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీపై హనుమాన్‌జంక్షన్ పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. ఈనేపద్యంలో వంశీ, మోహన్ రంగారావులను నూజివీడులోని రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. వారిద్దరికీ న్యాయమూర్తి శ్రావణి ఈనెల 29వ తేదీ వరకూ రిమాండ్ విధించారు.

సుందరయ్య జీవితం ఆదర్శం

వర్ధంతి సందర్భంగా అల్పాహారం, మజ్జిగ, పండ్లు, బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన విజయవాడలో పలుచోట్ల సోమవారం సిపిఎం అగ్రనేత, పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ తదితర నేతలు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాకర్లకు మజ్జిగ పంపిణీ చేశారు. వాంబేకాలనీ, అజిత్‌సింగ్‌నగర్, పాతబస్తీ, గొల్లపాలెంగట్టు, నెహ్రూ బొమ్మ సెంటర్, సామారంగం చౌక్, గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్, హనుమాన్‌పేట, మున్సిపల్ వెహికల్ డిపో తదితర ప్రాంతాల్లో సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పలు సభలు, సమావేశాలు, కార్యక్రమాల్లో నేతలు పాల్గొన్నారు. పలుచోట్ల అల్పాహారం, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాతబస్తీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని బాబురావు ప్రారంభించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజా రంగాల నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇంకా సిపిఎం పశ్చిమ, సెంట్రల్ సిటీ కార్యదర్శులు బోయి సత్యబాబు, బి.రమణరావు, నగర నాయకులు కె.దుర్గారావు, గాదె ఆదిలక్ష్మి, కొండారెడ్డి, సుబ్బారెడ్డి, రాజు, పీర్ సాహెబ్, లక్ష్మణ, వాకర్స్ అసోసియేషన్ ప్రముఖులు వి.సాంబిరెడ్డి, రాజకమల్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 21 డివిజన్లలోని 53 ప్రాంతాల్లో, ప్రజాసంఘాలు, రంగాలలో 15 ప్రాంతాల్లో మొత్తం 68 ప్రాంతాల్లో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. వివిధ కూడళ్ళలో సుందరయ్య చిత్రపటాలు ఉంచి పూలమాలలతో నివాళులర్పించారు. పలుచోట్ల పార్టీ నేతలే కాకుండా పార్టీలకు సంబంధం లేని పలువురు సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నేతలు పాల్గొని సుందరయ్యకు నివాళులర్పించారు. ముఠా, మున్సిపల్, బిల్డింగ్, ఆటో, షాపు, హోటల్ కార్మికులు, చిరు వ్యాపారులు జోహార్లర్పించారు. అజిత్ సింగ్ నగర్, న్యూ ఆర్ఆర్ పేట, అయోధ్య నగర్, వాంబే కాలనీ, దుర్గాపురం, కండ్రిక, కస్తూరిబాయిపేట, దేవినగర్, మధురా నగర్, గవర్నర్ పేట తదితర ప్రాంతాల్లో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, సిటీ నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, ఎం.సీతారాములు, ఎం.వి సుధాకర్, కాజ సరోజ, వై.సుబ్బారావు, ఎం.బాబురావు, ఎస్.కె.పీరు సాహెబ్, చింతల శ్రీనివాస్, ఎస్.కె నిజాముద్దీన్, శివ నాగేంద్ర, వెంకట్ రెడ్డి, యూన్సీ, స్టీఫెన్ బాబు, స్థానిక నాయకులు పి.కష్ణమూర్తి, బొంగు రాంబాబు, ఎం.నాగార్జున, ఎస్.సన్యాసిరావు, టి.శ్రీను, సుందర రామరాజు, బి.లక్ష్మణరావు, వెంకటేశ్వర్ రెడ్డి, కాజా గురుమూర్తి, ఎం.మురళీకష్ణ, పి.సాంబిరెడ్డి, ఎం.శివ, బి.శివప్రసాద్, వి.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు (కొండ) ఎస్.విజయలక్ష్మి, దేవి కుమారి, సి.హెచ్.అరుణ, ఎం.బుజ్జమ్మ, ఏ.రత్నకుమారి, టి.సాయి, పిచ్చమ్మ, బి.అమ్ములు, కె.మురారి, ఎ.పున్నారావు, జె.మంగపతి. ఎల్.జగ్గారెడ్డి. ఎస్‌కె.సలీం, ఎస్‌కె ఫాతిమా పాల్గొన్నారు.

వర్ధంతి కార్యక్రమంలో బోయి సత్యబాబు

తూర్పు సిటీలో...

విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గం కష్ణలంక, మొగల్రాజపురం, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజానేత సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కష్ణలంకలో పలు వీధులు, ఆటో స్టాండ్లు, పని ప్రదేశాల్లో సుందరయ్యకు ప్రజలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కష్ణ మాట్లాడారు. సిపిఎం తూర్పు నగర నాయకులు కోరాడ రమణ, టి.చంద్రశేఖర్, డి.వరప్రసాద్, వై కృష్ణ, తాడి రమణ, టి.రమా, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొగలరాజపురంలోని సిపిఎం కార్యాలయం వద్ద సుందరయ్య చిత్రపటానికి కందుల తిరుపతయ్య తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ సిపిఎం నాయకులు మురహరి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతికుమార్ పాల్గొన్నారు. అలాగే సుందరయ్య చిత్రపటానికి ప్రముఖ మార్క్సిస్ట్, అభ్యుదయవాది, ప్రజాస్వామ్యవాది సుంకర చంద్రశేఖర ఆజాద్ పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నగర నాయకులు స్టాలిన్, స్థానిక నాయకులు దావులూరి శ్రీనివాసరావు, ధూపం శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు. ఆటోనగర్లో సుందరయ్య చిత్రపటానికి సీనియర్ ముఠా కార్మికులు జోగి నాయుడు పూలమాల వేసి ఘనగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, వి.బి.రాజు, మణికంఠ, అప్పన్న, పోల్ రాజు, నాగేశ్వరరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న కాశీనాథ్

పశ్చిమ సిటీలో

వన్‌టౌన్ : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కుమ్మరిపాలెం సెంటర్లో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. యూనియన్ నాయకులు ఎం.పైడియ్య, వి.మల్లేశ్వరి కె.శివకుమారి ఎస్.లక్ష్మి సుబ్బారావు, భాస్కర్ పాల్గొన్నారు. మల్లికార్జున పేటలో మున్సిపల్ ఆఫీసర్ సీనియర్ నగర కార్యదర్శి సాంబశివరావు, ప్రముఖ అడ్వకేట్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, 52వ డివిజన్ కార్పొరేటర్ వి.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు. 34, 35, 37, 38, 39, 41, 42, 43, 44, 45, 46, 49, 50, 51, 52, 53, 54, 55, 56 డివిజన్లో అన్నదానం మెడికల్ క్యాంపు, అల్పాహారం, మజ్జిగ పంపిణీ, నోట్ బుక్స్ తదితర సేవ కార్యక్రమాలు చేపట్టారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సిహెచ్ బాబూరావు, పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు 50 వడివిజన్ కార్పొరేటర్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఆదిలక్ష్మి కె.సూరిబాబు, వి.నారాయణ నగర కమిటీ సభ్యులు కె.వెంకట్రావు, డాక్టర్ వామాక్షరావు. పి సూరిబాబు. నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి. సిహెచ్ అప్పారావు రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ బి.అచ్చేశ్వరరావు ఆర్టిసి రిటర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు మట్టి లిఫ్ట్ వర్కర్స్ యూనియన్ ప్రసాదు శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎం దుర్గా ఐడియా రాము, వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ భోగిరాజు కాజా, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాబు ఖాన్ దుర్గా పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా కొలనుకొండలోని స్కిల్ డవలప్‌మెంట్ సెంటరులో జరిగిన సుందరయ్య వర్ధంతి సభలో ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, సిజిఎం వై.అచ్యుతరావు తదితరులు

61వ డివిజన్లో మాట్లాడుతున్న కె.శ్రీదేవి

CHANGE OF NAME

I, **MANDAPATI RAVI KUMAR**, S/o. **Mandapati Priyanadhudu**, Resident of Door No: 14-118, Bodapadu, Nunna, Vijayawada Rural, NTR District. I have changed my son's name from **MANDAPATI RAJAVARDHAN** (Old Name) to **MANDAPATI RAJA VARDHAN** (New Name). Hereafter my son's name is known as **MANDAPATI RAJA VARDHAN** (New Name) for all purposes.

LOSS OF PASSPORT

I, SRINU NANDYALA S/o. NANDYALA DHARMARAO R/o. D.No:4-90, UPPARA GUDEM, WEST GODAVARI DISTRICT ,PIN-534134, ANDHRA PRADESH, INDIA. I LOST MY ORIGINAL PASS PORT NO:N3553231 ON 04/05/2025. WHILE TAKING XEROX COPIES AT HANUMAN-PET NEAR HAPPY NEST HOTEL. IF ANYONE FINDS IT,PLEASE INFORM THE ABOVE ADRESS (or) CELL NUMBER -9381554283.

పేరు మార్పు / సవరణ

నేను పేర్ల వెంకటకృష్ణ మణికంఠ ప్రదీప్, నివాసం : డోర్ నెం. 6-234, నూతక్కి, గుంటూరుజిల్లా. నా యొక్క కుమారుడి పేరు ఆధార్‌లో మిట్టపల్లి విహాన్ అని నమోదు కాబడినది. రెండవ వివాహం అనంతరం నా కుమారుడిపేరును **పేర్ల విహాన్ S/o పేర్ల వెంకటకృష్ణ మణికంఠ ప్రదీప్ (Perla Vihan S/o Perla Venkata Krishna Manikanta Pradeep)** గా మార్పు చేయుట జరిగినది. నేటి నుండి నా కుమారుడి పేరు పేర్ల విహాన్‌గా పిలవబడును. ఆధార్ మరియు భవిష్యత్ సవరణల కొరకు

OFFICE OF THE EXECUTIVE ENGINEER
AP EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION KRISHNA, MACHILIPATNAM.

E Procurement Short Tender Notice

Short Tender Notice.No.02/DB/EE/APEWIDC/2025-26, Dated 19.05.2025.

Tenders are invited for Major and minor Repairs to SW Hostels Works of 9 Nos. (Vide NIT. Nos.03 to 11) of APEWIDC., Division in Krishna District on e-procurement platform of Government of Andhra Pradesh. Further Details are can be viewed E procurement market place i.e., www.apeprocurement.gov.in.

Bid Document Downloading Start Date from : 23.05.2025.
Bid Document Downloading End Date : 06.06.2025 up to 3.00 PM.
Bid Submission Closing Date : 06.06.2025 up to 4.00 PM.
Bid Opening Date : 06.06.2025 @ 5.00 PM.

Sd/- Executive Engineer, APEWIDC, Krishna, Machilipatnam.

తిరువూరులో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

పెద్దఎత్తున వారిని అడ్డుకున్నారు. ఎన్నిక నిర్వహించే నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం హాలుకు 300 మీటర్ల దూరంలో ఎవరినీ లోనికి వెళ్లనీయకుండా పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను, పోలీసులను స్థానిక ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి నెట్టేసి లోపలికి వెళ్లారు. మరోపక్క గతంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న రాష్ట్ర ఆగ్రానికి ప్రొడక్ట్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ దేవదత్ కూడా తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. భారీగా తరలి వచ్చిన టిడిపి, జనసేనా కార్యకర్తలు అవినాష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. వైసిపి సభ్యులు రోడ్డుపై బైఠాయించి తమను లోనికి వెళ్లనివ్వాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. సభ్యులు కాకుండా మిగిలిన వారెవరినీ లోనికి వెళ్లనీయకుండా నిషేధంఉన్నా టిడిపి వారిని లోనికి పంపి తమకు ఎందుకు పంపరని అవినాష్, స్వామిదాసు పోలీసులను ప్రశ్నించారు. తమ సభ్యులను ప్రలోభ పెట్టి పార్టీ కండువాలు కప్పి కుటిల రాజకీయాలు చేస్తున్నారని వైసిపి శ్రేణులు ఆరోపించాయి. బలం లేకున్నా చైర్మన్ పీఠం కోసం టిడిపి చేస్తున్న ప్రయత్నాలు రాజకీయాల్లో నైతిక విలువలు పతనానికి నిదర్శనమంటే వైసిపి శ్రేణులు నినాదాలు చేశాయి. దీంతో అరుపులు, కేకలతో ఆప్రాంతం దద్దరిల్లింది. పోలీసులు రోప్ ఉపయోగించినప్పటికీ టిడిపి శ్రేణులు లెక్కచేయలేదు. 12 గంటలు అయ్యే వరకు వైసిపి సభ్యులను లోనికి వెళ్లనీయకుండా చేస్తే ఎన్నిక వాయిదా పడుతుందని చెప్పి ఆ సమయం వరకు వారిని అడ్డుకునేందుకు టిడిపి కార్యకర్తలు హోరాహోరీగా తలబడ్డారు. చివరకు వైసిపి నేతలు, కార్యకర్తలపైకి ఎంఎల్ఎ తన అనుచరులతో వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. సమయం 12 గంటలు కాగానే ఏడుగురు సభ్యులు మాత్రమే హాలులో ఉండడంతో కోరం లేనందున చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి మాధురీ ప్రకటించారు. దంతో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

వైసిపి నేతల హౌస్ అరెస్ట్

మరోపక్క పలువురు వైసిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తిరువూరు వెళ్లొద్దని ఆంక్షలు విధించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

క్యాంప్‌కు వెళ్లిన వైసిపి సభ్యులు

టిడిపి ప్రలోభాలకు లొంగకుండా వారంపాటు క్యాంప్‌లో నుండి వచ్చిన 12 మంది వైసిపి సభ్యుల్లో 11 మంది తిరిగి క్యాంప్‌కు తరలి వెళ్ళారు. దేవినేని అవినాష్ సారధ్యంలో ప్రత్యేక వాహనంలో వారు అక్కడి నుండి తెలియని ప్రదేశానికి వెళ్లిపోయారు. తిరువూరులో మైలవరం ఎసిపి ప్రసాద్ ఆధ్వర్యంలో 120 పోలీసు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరువూరు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ చట్టవిరుద్ధంగా, దౌర్జన్యంగా వ్యవహరించిందని వైసిపి ప్రతినిధి బందం విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి ఫిర్యాదు చేసింది.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE ELURU. FAMILY COURT. ELURU, ELURU Dist.
I.A.480/25, O.S.99/2018

Between :
Nimmagadda Murali Kumari @ Cilukuri Murali Kumari ...Petitioner/Plaintiff
And
Nimmagadda Premachodary & Others ... Respondents/Defendants

పై నెంబరు దావా గ్రంథంలో వాది నిమ్మగడ్డ మురళీ కుమారి గారు పిటిషనరు. Tummala Charla Rama Devi ని అన్యారు హానికర వర్తిని మైనరు తరఫున Property గార్డియన్‌గా నియమించు నిమిత్తం I.A.480/25 అనే పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు 2వ రెస్పాండెంటు అయిన Tummala Charla Sravani, W/o.Rama krishna, Tummalacharla Complex, D.No.16/379/1, Koti Bomma Centre Gudiwada, Krishna District. పై వారు సదరు దావా గ్రంథంలో పిటిషనులో ఎన్నిపర్యాయములు నోటీసులు పంపియున్నను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీకోర్టు వారు సదరు రెస్పాండెంటు గారికి పేపరు ద్వారా నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు వేసియున్నారు. సదరు దావా I.A. గ్రంథంలో 2వ రెస్పాండెంటు గారికి ఏవైన ఆక్షేపణలు వున్న యెడల **ది.19-6-2025 ఉ.10.30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల సదరు దావా గ్రంథంలో పిటిషను మీ పరోక్షమందు విచారించబడును.

Eluru Dt.15-5-25 — **Y.Nirmala Devi**, Advocate, Eluru. పిటిషనరు తరపు ప్లీడరు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE ELURU. FAMILY COURT. ELURU, ELURU Dist.
I.A.473/2025, O.S.99/2018

Between :
Nimmagadda Murali Kumari @ Cilukuri Murali Kumari ...Petitioner/Plaintiff
And
Nimmagadda Premachodary & Others ... Respondents/Defendants

పై నెంబరు దావా గ్రంథంలో I.A.473/2025 Under or 1 Rule to పిటిషనులో Proposed Party 2nd Respondent అయిన Tummala Charla Sravani, W/o.Rama Krishna, D.No.16/379/1, Kotibamma Centre Tummalacharla Complex, Gudiwada, Krishna District. అను వార్కి తమ కోర్టు వారి ద్వారా నోటీసు పంపియున్నను. తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన సదరు 2వ ప్రతివాదికి పేపరు ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. సదరు 2వ ప్రతివాదికి సదరు పిటిషనులో ఏమైన ఆక్షేపణలు వున్న యెడల ది.19.6.2025వ తేదీన ఉ॥10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటిషను గ్రంథంలో మీ పరోక్షమందు విచారించబడును.

Eluru Dt.15-5-25 — **Y.Nirmala Devi**, Advocate, Eluru. పిటిషనరు తరపు ప్లీడరు.



ఉయ్యూరులో...

గుడివాడలో...

మొవ్వలో...

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

వర్ధంతి కార్యక్రమాల్లో సిపిఎం, ప్రజా సంఘాల నేతలు

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర సమరయోధుడు, నిరాడంబరుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని కృష్ణాజిల్లాలో పలుచోట్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మార్క్సిస్ట్ యోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సుందరయ్య అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని సుందరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని కుల, మత రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా గన్నవరంలోని సుందరయ్య రెడ్ వాలంటీర్స్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నడుపుతున్న చలివేంద్రంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు సురగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరావు, దాదా పటాన్ సర్దార్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. హనుమాన్జంక్షన్ పెరికిడువంతెన సుందరయ్య కాలనీ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, బత్తుల రాంబాబు, సాతులూరి బాలరాజు పాల్గొన్నారు. చాగంటిపాటి పద్మ జ్ఞాపకార్థం ఆమె భర్త కృష్ణారావు సహకారంతో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, రెడ్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు పాల్గొన్నారు. **గుడివాడ:** స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి రెడ్డి, బండారు రాధాకృష్ణ, డైట్ కాలేజ్ విశ్రాంత అధ్యాపకులు ఆంజనేయులు, ఏఎన్‌ఆర్ కళాశాల అధ్యాపకుడు గాంధీ పాల్గొన్నారు. **ఉంగుటూరు:** మండలంలోని తేలప్రోలు, ఎలుకపాడు, వెన్నూతల, ఆత్కూరు తదితర గ్రామాల్లో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టివి లక్ష్మణస్వామి, ఎ.వెంకటేశ్వరరావు మాగంటి సాంబశివరావు, రామ్మోహన్ రావు, చౌటుపల్లి ప్రభాకర్, సుబ్బారెడ్డి, పిల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరులోని సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు, పవన్ కుమార్, కీర్తి, బి.రాజేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** మండలంలోని నిడుమోలు, కాజా, చినముత్తేవి గ్రామాల్లో సుందరయ్యకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోశీలం నారాయణరావు, మద్దుల బసవరావు, ఉప్పలపు వెంకటాద్రి, కొడాలి కరుణాకర్‌రావు, మాదాసు నాగులు, కాకి రాజశేఖర్ మురహరిరెడి తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్:** సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని మచిలీపట్నం గొడుగుపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.ధనుంజయరావు, కొడాలి శర్మ, కొల్లాటి శ్రీను, బూర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** మండలంలోని గరికపర్రు, వల్లూరు పాలెం, తోట్లవల్లూరు, కళాసమాలపల్లి గ్రామాల్లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంభం కొండల బాబు, గుడిసె వెంకట సుబ్బారావు, మోటూరి సందేశ్, అన్నవరపు లోకేష్, చింతగుంట ప్రకాష్, గుడిసె ప్రవీణ్, మున్నా, సిహెచ్ రాకేష్, పత్తిపాటి నాని తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్లపూడి విల్సన్, దునుకు రఘునాధరావు, వేము పెదబాబు పాల్గొన్నారు. స్థానిక చాట్లవానిపురంలో సుందరయ్య చిత్రపటానికి దళిత గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాయవరపు వెంకటేశ్వరరావ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు, కే.లక్ష్మణరావు, చాట్ల రాంబాబు పాల్గొన్నారు. **కంకిపాడు:** మండేపల్లి నాగభూషణంరెడ్డి భవన్లో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు కుమారి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సిపిఎం నాయకులు శివశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పి.రంగారావు మాట్లాడారు. పొద్దుటూరు గ్రామంలో సుందరయ్య చిత్రపటానికి ఈడా కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప్పులూరు గ్రామంలో రంగారావు, రెడ్డయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి నరేష్, శ్రీహరి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కే నాంచారయ్య, పరుశురామయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు. పోరంకి సెంటర్లో బిల్డింగ్, ఆర్టీసీ, మున్సిపల్, ఆటో కార్మికులు సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సీనియర్ నాయకులు నారిన వెంకట్రావు, అనుమోలు ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరయ్య శాస్త్రి, సిపిఎం పెనమలూరు కార్యదర్శి ఖాసిం, ఉప్పాడ త్రిమూర్తులు, సిరిగిరి చిన్ని, ఉయ్యూరు వెంకట్రావు, పోతులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోరంకిలో...

కంకిపాడులో...

ఉంగుటూరులో...

బందరులో...

పామర్రులో...

తోట్లవల్లూరులో...

గన్నవరంలో...

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-గూడూరు: ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టరు పి.వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గూడూరు మండలం కొత్త పాళెం గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కట్టా శివగంగా అనే మహిళకి చెందిన సుమారు 4.5 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామశేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీ రుణాల కాల వ్యవధి పెంచాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: రాష్ట్ర పభుత్వం ప్రవేశపెట్టిన ముస్లిం, క్రిస్టియన్ రుణాల దరఖాస్తుకు సంబంధించి కాల వ్యవధి జూన్ నెల వరకు పొడిగించాలని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎండి సద్రుద్దీన్ ఖురేషి సోమవారం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తగిన సమాచారం లేక చాలా మంది లబ్దిదారులు చేసుకోవడానికి ఇంకా ఎదురు చూస్తున్నారని, వారందరికీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థల పరిధిలో మున్సిపల్ అధికారులు మండలాల పరిధిలో మండలాల పరిధిలో మండల స్థాయి అధికారులు మైనారిటీలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని ముస్లిం సంక్షేమ సంఘం తరుపున కోరారు.

ఎంఇఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీ హాల్లో కృష్ణాజిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా దేవరపల్లి విక్టర్ బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా జుజ్జువరపు అనిల్ కుమార్, జనరల్ సెక్రటరిగా బీడెల్లి మరియ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీగా బొకినాల కృష్ణ, ట్రెజరర్ గా రాచపూడి బాలస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉడుముల దుర్గారావు, గౌరవ అధ్యక్షులుగా మేదర రమేష్, గౌరవ ముఖ్య సలహాదారుగా రావెల వరుణ్ కుమార్, లీగల్ అడ్వైజర్‌గా అద్దేపల్లి నిరంజన్ ఎన్నికయ్యారు.

కోతుల బెడదపై వినతి

ప్రజాశక్తి-కోడూరు: కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని కోడూరు అంబటి బ్రాహ్మణయ్య కాలనీవాసులు సోమవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా తమ కాలనీ నందు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇంటి వద్ద గహ ఉపకరణ వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని, వాటిని మందలించిన ఎడల మనుషులపై ఎదురు దాడి చేసి గాయపరుస్తున్నాయని వాపోతున్నారు. కోతులు ఎదురు దాడి చేసి గాయపరచడంతో వద్ధులు,పిల్లల సైతం ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోరారు.

గ్రీవెన్స్‌కు ఏడు అర్జీలు

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) లో తమ సమస్యలపై ఏడుగురు దరఖాస్తులు అందించినట్లు తాహసిల్దార్ కే మస్తాన్ తెలిపారు. వచ్చిన అర్జీల్లో నలుగురు ఇండ్ల స్థలాలకు, ఇద్దరు రేషన్ కార్డులకు, ఒకరు సర్వేకు అప్లికేషన్ ఇచ్చారని వివరించారు.

విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విద్యుత్ అంతరాయంతో మండల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి కుమార్, గుడ్లవల్లేరు మాజీ సర్పంచ్ వల్లభనేని వెంకటసుబ్బారావు, పోలవరపు వెంకట్రావు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు సోమవారం కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి విద్యుత్ కోతపై అధికారులను వివరణ కోరారు. ఈదురు గాలులు,వర్షాల కారణంగా విద్యుత్ లైన్లు ధ్వంసం కావడంతో విద్యుత్ ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కవి రచయిత సోనితో గోరటి వెంకన్న

రచనలు సమాజాన్ని ప్రతిబింబించేలా ఉండాలి: గోరటి

ప్రజాశక్తి - కంచికచర్ల : కవుల రచనలు ప్రజా జీవితాన్ని, సమాజ చైతన్యాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలని ప్రజాకవి, ఎంఎల్‌సి గోరేటి వెంకన్న సూచించారు. గోరటి వెంకన్న సోమవారం కంచికచర్లకు చెందిన కవి, వర్ధమాన రచయిత తంగిరాల సోని ఇంటిలో కొలతసేపు గడిపి సోని రాస్తున్న కవితలు, రచనలు ఆసక్తిగా చదివి అభినందించారు. ఈనెల 18న విజయవాడలో జరిగిన కలేకూరి ప్రసాద్ సభ సక్సస్ చేయడం పట్ల సోనీని ప్రత్యేకంగా అభినందించారు. సమాజాన్ని చైతన్య పరిచేలా కవితలు రచనలు చేయాలని, బడుగు బలహీన వర్గాల బాధలు, వారి జీవిత యథార్థ సంఘటనలు కవితలలో కనిపించాలని అన్నారు. వెంకన్నకు తంగిరాల సోని కవితా సంపుటి బ్లాక్ వాయిస్‌ను అందజేశారు. సాహిత్య కార్యక్రమాల నిర్వహణ బాగున్నదని, మహనీయుల సభలు విజయవంతం చేయడం, పుస్తకాలు ముద్రణ తదితర అంశాలను అడిగి తెలుసుకొని అభినందించారు. కవులు కోయి కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ తాడీ ప్రకాష్ తదితరులు వెంకన్న వెంట ఉన్నారు.

పెట్రోలు బంకు ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మం డలంలోని అనిగండ్ల పాడు గ్రామంలో మాజీ సోసైటీ అధ్యక్షులు పిడికిలి కోటేశ్వరరావు నూతనంగా నిర్మించిన మౌనిక అండ్ చేరిపెల్లి, పిడికిటి పెట్రో స్టేషన్ హెచ్‌పి పెట్రోల్ బంకు ప్రారంభించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మాజీ మండల అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు యనాల సురేష్, గుడిమెట్ల శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మల్లెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

కర్రసాము క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టి రాష్ట్ర, దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో సిలంబమ్ (కర్రసాము) క్రీడాకారులు శాప్ ఛైర్మన్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిలంబమ్ క్రీడాకారులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలిదిండిలో ఏప్రిల్ 30వ తేదీన జరిగిన స్టేట్ లెవల్ సిలంబమ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో వారు సాధించిన విజయాలు, పతకాల గురించి శాప్ ఛైర్మన్‌కు వివరించారు. ఎస్‌విఆర్‌కె ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 73 గోల్డ్ మెడల్స్, 16 సిల్వర్ మెడల్స్, 5 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, తమకు కావాల్సిన క్రీడాసదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర, దేశ గౌరవాన్ని పెంచాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సిలంబమ్ కోచ్‌లు శ్రీకాంత్, వర్మ, సిలంబమ్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం, కొండపల్లి పరిసర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అధిక వర్షాలు, వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు భద్రత కల్పించాల్సిన ఇబ్రహీంపట్నం రెవెన్యూ కార్యాలయంలో భారీగా నీరు చేరడంతో కార్యాలయ సిబ్బంది పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ కార్యాలయాల్లోకి వర్షపునీరు చేరింది. ఎంపిడిఒ కార్యాలయం ముందు రెండు అడుగుల లోతు నీటి నిల్వ ఉండటంతో కార్యాలయాన్ని సందర్శించే గ్రామాల వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంఆర్‌ఒ కార్యాలయం మొత్తం జలమయం కావడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలిపివేశారు. సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన బాధితులు నిరుత్సాహంగా తిరిగి వెళ్లారు. తహశీల్దార్ కార్యాలయం నీట మునగడంతో రికార్డుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. శిథిలావస్థకు చేరిన భవనంలోనే రెవెన్యూ విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలోకి నీరు చేరడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తహశీల్దార్ వెంకటేశ్వర్లు చెట్టు కింద కూర్చొని పాలన సాగిస్తున్నారు. కార్యాలయం దయనీయ పరిస్థితిలో ఉన్న కార్యాలయంపై ఉన్నత

అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం వెనుక వైపు విజయవాడ భద్రాచలం జాతీయ రహదారిపై కొద్దిపాటి వర్షానికి జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు, నేషనల్ హైవే అధికారులు అసలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికి రహదారులు మొత్తం జలమయమయ్యాయి. ఇప్పటికైనా దృష్టి సారించాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

గ్రంథాలయంలో ప్రజ్ఞా ప్రదర్శన

విజయవాడ : విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం తరగతులు విద్యార్థులకు విద్యార్థి వికాస వాహిని వ్యవస్థాపాక అధ్యక్షులు వేములపల్లి కేశవరావు విద్యార్థులకు ప్రజ్ఞా ప్రదర్శన (టాలెంట్ షో) నిర్వహించారు. 26న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు, 27న నాకు నచ్చిన పుస్తకం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు ఎవరైనా పాల్గొనవచ్చని గ్రంథాలయాధికారి కంచల నాగరాజు విజప్తి చేశారు.

తరగతులకు హాజరైన విద్యార్థులు

కొనసాగుతున్నశిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా పట్టణంలోని గ్రేడ్ 1 గ్రంథాలయంలో సోమవారం మొదటిగా పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులు చిత్రలేఖన బొమ్మలు గీశారు. అనంతరం ఉపాధ్యాయురాలు కుమారి కె.పుష్పలత మన చుట్టూ ఉన్న చెట్లు వాటి ఉపయోగాలు వాటి ప్రాముఖ్యత చెట్లు ద్వారా మనకు ఎన్నోవిధమైన లబ్ధి పొందుతున్నామని తెలిపారు. మనం జీవించడానికి ఆక్సిజన్, కొన్ని చెట్లు ఔషధంగా మరికొన్ని చెట్లు పండ్లు, పువ్వులు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ చెట్ల గురించి ఒక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ సిబ్బంది జె.శ్యామల, రమేష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం సోమవారం కూడా కొనసాగింది. విద్యార్థులకు న్యూస్ పేపర్లు, కథల పుస్తకాలు చదివించారు. చదరంగం నిపుణులు ఆదూరి సురేష్ బాబు విద్యార్థులకు చదరంగంలో ఎత్తుకు పైఎత్తులు ఎలా వేయాలో వివరించారు.

డైకిన్ ఫుల్ లైన్ సొల్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: పోరంకిలోని 100 అడుగుల రోడ్డు నందు డైకిన్ ఫుల్ లైన్ సొల్యూషన్ ప్లాజాను కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె.జె.జావా సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో ప్రత్యేకంగా అన్ని రకాల ఎసిలను అందించాలనే ఉద్దేశంతో ఈ షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. ఎయిర్ కండిషనర్‌లలో డైకిన్ అగ్రగామిగా ఉందని అన్నారు. ఎప్పటి కప్పుడు వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నూతన ఉత్పత్తులను తీసుకువస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వేసవి సందర్భంగా చల్లని ఇంటి వాతావరణం అందించేందుకుగానూ డైకిన్ కంపెనీ అన్ని ఎసిలను అందుబాటులో ఉంచిందన్నారు. ఇక్కడ స్ప్లిట్ ఎసి, విండో, బిజినెస్, కమర్షియల్ అన్ని రకాల ఎసిలను అందించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాజకుమార్, పలువురు కంపెనీ ప్రతినిధులు, నగర ప్రముకులు పాల్గొన్నారు.

తన్నీరు హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ని పట్టణంలోని వారి నివాసంలో జగ్గయ్యపేట పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తిరువూరు మున్సిపల్ ఎన్నికకు వెళ్లకుండా ముందస్తుగా ఆదివారం రాత్రి గం పోలీసులు ఆయనను స్వగృహంలో నిర్బంధించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ శాంతిభద్రతల సమస్యను సాకుగా చూపి వైసిపి నేతలను హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమన్నారు.

పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ అక్రమ అరెస్టులు చేస్తున్నారని రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కాపూర్ గాంధీ అన్నారు. పట్టణంలోని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, వైసిపి ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు కేసర లోకేష్, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, నియోజవర్గ కార్మిక విభాగ అధ్యక్షులు మెండెం రామారావు పాల్గొన్నారు.

బాజీ షహీద్‌కు ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావును, ఇటీవల నూతనంగా నియమితులైన వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ బాజీ షహీద్ అలియాస్ బాబాను ఆత్మీయ సత్కరించారు. వన్‌టౌన్, ఏఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో అన్సారీ - అబ్బాస్ ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో సత్కరించారు. వారు ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనారిటీ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యే భవిష్యత్తుకు పునాది

సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పునాది విద్యతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు నిజాయితీ, తపనతో బోధించాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నగరంలోని మ్యారీస్ స్టెల్లా కాలేజీలో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, ఎస్సీఈఆర్టీ, ప్రథమ్, ప్రపంచ బ్యాంకు (సాల్ట్) ఆధ్వర్యంలో, పూర్వ బాల్య సంరక్షణ, విద్య, ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం అనుసంధానం కోసం ఆరు రోజుల పాటు 'జ్ఞాన ప్రకాష్ శిక్షణ' కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రెండో ఏడాది శిక్షణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 మంది ఉపాధ్యాయులు కీరిసోర్సు పర్సన్లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్ కిట్, జాదూయి పిటారా కిట్ అందజేయనున్నామన్నారు. కృత్యాధారిత బోధన ద్వారా విద్యార్థులను ఆకర్షించుకుని, నిపుణ్ భారత్ లక్ష్యాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన టీచర్లు మిగిలిన ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని, విద్యార్థులకు ఏదైనా మంచి చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు సంతృప్తితో పని చేస్తూ, గౌరవాన్ని పొందాలన్నారు.

జ్ఞాన ప్రకాష్ మాడ్యూల్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతరం ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పరిపూర్ణ మూర్తిమత్వంగల వ్యక్తిని తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శామో జాయింట్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, డిప్యూటి డైరెక్టర్ ఎం.అనురాధా, ఎన్టీఆర్ జిల్లా ఏపీసీ జి.మహేశ్వరరావు, ప్రథమ్ ప్రతినిధులు సంయుక్త సుబ్రమణ్యం, లీలా పద్మావతి, జె-పాల్ ప్రతినిధి రాజేశ్, ఎల్ఎఫ్ఈ ప్రతినిధి నేహా, కెఆర్పీ ప్రతినిధి శ్యామ్, సత్త్వకైవల్య ప్రతినిధి సాయికష్ణ, సాల్ట్ ప్రతినిధి డా. వి. సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'జ్ఞాన ప్రకాష్' మాడ్యూల్ ఆవిష్కరించారు. అనంతరం దీక్ష ప్లాట్ ఫాం ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాల్లో క్యూఆర్ కోడ్‌లకు ఈ కంటెంట్‌ను సష్టించడం, ట్యాగింగ్ చేయడం తదితర అంశాలపై జరుగుతున్న వర్క్‌షాప్‌లో ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అమూల్యమైన సూచనలు అందించారు. ఎస్పీడీతో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి, దీక్ష స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.డి.ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాపు నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది.

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజల నుండి అందే అర్జీల పట్ల సంబంధిత అధికారులు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా ఇన్చార్జి కలెక్టర్, డిఆర్ఓ కె చంద్రశేఖరరావు తదితరులతో కలిసి మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 22,770 అర్జీలు రాగా అందులో 20,865 అర్జీలు పరిష్కరించబడ్డాయని ఇంకా 1905 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా సకాలంలో పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా 13 గడువు దాటిన అర్జీలు ఇంకా అపరిస్కృతంగా ఉన్నాయని వాటిలో పంచాయతీరాజ్ శాఖలో 5, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో 6 అర్జీలు ఉన్నాయని వాటిని ఇంకా ఎందుకు పరిష్కరించ లేదని ఆయా శాఖ లా అధికారులను ప్రశ్నించారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

మేజర్ కాలువ గండ్లు పూడ్చాలి

కోడూరు మండలం రామకృష్ణాపురం రెవిన్యూ పరిధిలో మేజర్ మురికి కాలువ ఉందని, దాని కింద చిన్న సన్నకారు రైతులు ఆక్వా సాగు చేస్తున్నారని, కొంతమంది మత్స్యకారులు వేట ద్వారా జీవనం సాగిస్తున్నారని, అయితే మోపిదేవి భాస్కరరావు చెరువు నుండి పాలకాయ తిప్ప అవుట్ పాల్స్ వరకు డ్రైనేజీ కట్ట గండ్లు పడి, ముళ్ల తుమ్మ చెట్లతో మూసుకుపోయి నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఆవుల బసవయ్య అర్జి అందజేశారు.

చెవి దిద్దులతో సమస్య తీర్చండి...

ఓ యువతి చేసిన పనికి అధికారులు ఒక్క సారిగా అవాక్కయ్యారు. 'నా పని చేసి పెట్టండి' అంటూ గూడూరు మండల తరకటూరు గ్రామానికి చెందిన భువనేశ్వరి తన చెవి దిద్దులు తీసి టేబుల్పై పెట్టింది. కోర్టులో గెలిచిన ఇంటి స్థలానికి అన్ని అనుమతులు ఉన్నా తరకటూరు గ్రామ జనసేన నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, తన చెవి దిద్దులతో వారికి కావాల్సింది ఇచ్చి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి విజ్ఞప్తి చేసింది.

ఆర్డినెన్స్ ప్రకారం నియామకాలు చేపట్టాలి

వర్గీకరణ ఆర్డినేన్స్ ప్రకారం ప్రభుత్వ శాఖల్లో నియామకాలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టాలని ఎంఈఎఫ్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అర్జీ ఇచ్చిన వారిలో బోకినేల కృష్ణ, జుజ్జవరపు అనిల్ కుమార్, బీడెల్లి మరియకుమార్, గంద్రపు శీనయ్య తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణకు అంతర్గత కమిటీలు

పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013కు సంబంధించి గోడపత్రికలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోమ్లు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు, ఆసుపత్రులు, సహకార సంస్థలు, విద్యాసంస్థలు కార్పొరేషన్ తదితర ప్రదేశాల్లో పని చేసే చోట 10 మంది కన్నా తక్కువగా ఉన్నా సరే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మహిళల వేధింపుల నివారణకు ప్రతి చోట అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

క్రీడా సామాగ్రి అందజేత

జిల్లాలో 45 వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో శిబిరానికి 5 వేల రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె.రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షాహిద్ బాబు షేక్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాన్ని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: తన ఇంటి స్థలంతో పాటు ఉన్న 20 సెంట్లు పొలాన్ని లాక్కోవాలని చూస్తున్నారని, -పై దాయాదులు కన్ను పడి లాక్కోవాలని చూస్తున్నారని భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న 80 ఏళ్ల వద్ధురాలు సోమవారం జిల్లా కలెక్టర్కు మొరపెట్టుకుంది. చల్లపల్లి గ్రామానికి చెందిన పోలిమెట్ల సంతోషం పాగోలు రెవెన్యూ గ్రామ పరిధిలో 20 సెంట్లు మాగాణి, చల్లపల్లిలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం ప్రభుత్వం మంజూరు చేసింది. సంతోషం సామ్యూల్ దంపతులకు పిల్లలు లేకపోవడం, 2008లో సామ్యూల్ చనిపోవడంతో ఈ ఆస్తుల కోసం పలువురు ఆక్రమించే ప్రయత్నాలు మొదలు పెట్టారని సంతోషం వాపోయింది. తప్పుడు కాగితాలు సృష్టించి కోర్టు కేసులతో వేధిస్తున్నారని మొరపెట్టుకుంది.

వంద మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-కోడూరు: పిట్టలంక పంచాయతీ ఆఫీస్ దగ్గర సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో అవనిగడ్డ బ్రాంచి, రేపల్లెలోని ఫోకస్ కంటి ఆసుపత్రి డాక్టర్ కిషోర్, డాక్టర్ దాస్ పర్యవేక్షణలో వైద్యులు మేరుగ ప్రవీణ్ వంద మందికి పైగా రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసిన వారికి రేపల్లె ఫోకస్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ డిపో నుండి కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి నది పుష్కరాలకు ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జి.రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బృందాలుగా ఏర్పడిన వారి వద్దకు బస్సులను పంపబడతాయని, సూపర్ లగ్జరీ బస్సుకు ఒక్కొక్కరికి రూ.2 వేలు ఛార్జీ ఉంటుందని, ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కలదని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9494759318, 95500 62465, 7382903299 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల హక్కుల కోసం పోరు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడం బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లక్ష్యం అని సంఘం తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి ప్రేమానంద్ చెప్పారు. సోమవారం మచిలీపట్నంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా పట్టణ, కళాశాలల స్థాయిలో కమిటీల నిర్మాణమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. భవిష్యత్లో బహుజన రాజ్య స్థాపనే బిఎస్ఎఫ్ఐ ధ్యేయం అన్నారు. జిల్లా అధ్యక్షుడు డి.కార్తికేయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సౌడాడ బాలాజీ, బొమ్మిడి విజయ్, కోటె రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల వద్ద కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ నేతృత్వంలో గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో సోమవారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్లో గుడివాడ పట్టణ సి.ఐలు కొండపల్లి శ్రీనివాస్, చల్లా నాగప్రసాద్, తాలుకా సిఐ సోమేశ్వరరావుల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, వంద మంది సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 27 బైక్లు, ఒక కారు, ఒక ఆటోను సీజ్ చేసినట్లు డిఎస్పి ధీరజ్ వినీల్ తెలిపారు.

పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలు కాకుండా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఉపాధ్యాయుడు పి.నాగబ్రహ్మం అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పేదరాశి పెద్దమ్మ కథను చదివి వినిపించారు. అనంతరం క్యారమ్స్, చెస్, లూడో ఆటల పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి టి.వాణి తెలిపారు.

నేడు భారీ ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 20వ తేదీన స్థానిక కొత్త మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుండి ఆర్డివో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రేపాని కొండ తెలిపారు. సోమవారం స్థానిక నీలామహల్ సెంటర్లో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, రాష్ట్ర వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ కార్యదర్శి బత్తుల నాగరాజు, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలం మెరకనపల్లిలో ఆదివారం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ టోర్నమెంట్ లీగ్ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన టీము విజేతలకు మొదటి బహుమతి రూ.15 వేలు యర్రంశెట్టి సందీప్, ద్వితీయ బహుమతి రూ.పది వేలు మెరకనపల్లి కృష్ణ జ్ఞాపకార్థం తమ్ముడు నవీన్, తృతీయ బహుమతి రూ.5 వేలు యడ్లపల్లి కార్తీక్ సురేష్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు చవాకుల సురేష్, మెరకనపల్లి కిషోర్, ఆకుల పవన్ కళ్యాణ్, మెరకనపల్లి బలరామ్, మెరకనపల్లి సుధీర్, ఆకుల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో ప్రముఖులు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవిలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని విశ్రాంతి చీఫ్ సెక్రటరీ ఎల్.వి.సుబ్రమణ్యం దంపతులు సోమవారం దర్శించుకున్నారు. సుబ్రమణ్యం దంపతులకు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం సుబ్రమణ్యం దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రసాదాలను, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్, తమిళనాడు ఎయిర్పోర్టుల అడ్వైజరీ కమిటీ సభ్యులు, ఇమేజ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ గూడూరు రాధాకృష్ణ సోమవారం కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన రాధాకష్ణకు ఆలయ పర్యవేక్షణ అధికారి అచ్యుత మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

పేదల పెన్నిధి సుందరయ్య

వాడవాడలా వర్థంతి కార్యక్రమాల్లో నేతలు - వీరులపాడులో స్థూపం ఆవిష్కరణ

స్థూపాన్ని ఆవిష్కరించిన బాబూరావు

ప్రజాశక్తి - వీరులపాడు :

పేదల పెన్నిధి సుందరయ్య అని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో చూపించిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారు. వీరులపాడులో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సుందరయ్య స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య నిజమైన దేశభక్తుడని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా గన్నవరం ప్రాంతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలు మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను పత్రికల ద్వారా ప్రశ్నించే విలేకరులపై అక్రమంగా కేసులు నమోదు చేయటం దుర్మార్గమని చర్యని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వట్టికొండ పార్థసారథి, కోడూరు పిచ్చేశ్వరరావు, చాట్ల రవి, కోట కళ్యాణ్, కటారపు గోపాల్, సిపిఐ రాష్ట్ర వ్యవసాయ సంఘం నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకృష్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి జెండావిష్కరణ చేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో శాంతినికేతన్ విద్యాలయం ప్రిన్సిపాల్ ఉయ్యూరు రాధాకృష్ణరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కష్ణారెడ్డి, అప్పిరెడ్డి, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ 18 వార్డులో సుందరయ్య వర్థంతి నిర్వహించారు. సిపిఎం జెండా దిమ్మె వద్ద సుందరయ్య చిత్ర పటానికి నివాళులర్పించారు. మండల కార్యదర్శి కె.గోపాల్, సయ్యద్ ఖాసిం, రవి శేఖర్, ఉప్పు శీను, 18వ వార్డు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లూరులో సుందరయ్య స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సుందరయ్య అభిమాని వజ్రాల నర్సారెడ్డి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. పుల్లూరు, చంద్రగూడెం, మైలవరంలో జరిగిన కార్యక్రమాలలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, సిపిఎం సీనియర్ నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్‌లో సుందరయ్య వర్థంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, కార్యదర్శి గుణగంటి శ్రీనివాస్ రావు, ప్రభుత్వ న్యాయవాది సాంబశివరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలోని జుజ్జూరు గ్రామంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు మంగళపుడు సుందర్రావు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు బండారుపల్లి మహేష్ నరేష్ సీతారామయ్య తదితరులు పాల్గొని సుందరయ్యకు జోహార్లు అర్పించారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేటలో సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కోట కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, పుట్టం పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కొండపల్లి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, ఎ.విటల్ రావు, వి.మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** చీమలపాడు, కంభంపాడు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, మండల సిపిఎం కార్యదర్శి పానెం ఆనందరావు, సిపిఎం సీనియర్ నాయకులు సోమా మోహన్ రావు, జెట్టి వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, దేశిరెడ్డి లక్ష్మారెడ్డి, పంబి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుందరయ్య పార్టీకి చేసిన త్యాగాన్ని కొనియాడారు. కనుమూరులో సీనియర్ నాయకులు చెరుకు వీరారెడ్డి, కొత్తపల్లిలో గువ్వల సీతారామిరెడ్డి, ఊటుకూరులో ఎన్‌జె చారి, పలు గ్రామాల్లో పార్టీ నాయకులు పథకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జానపాటి వెంకటేశ్వరరావు గుంటుపల్లి వీరభద్ర మీసాల గోపాలకృష్ణ, డి.నాగేశ్వరరావు ఉన్నారు. **వత్సవాయి :** మండల కేంద్రంలో మండల కార్యదర్శి బి.రాము అధ్యక్షతన సుందరయ్యకు నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. వర్ధంతి సభలో పిఎం పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వర్లు సభ్యులు జి.వెంకటేశ్వర్లు బి.బిక్షం ఆర్.దేవయ్య ,ప్రసాదు, పెద్దిరాజు, శీను తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో సుందరయ్య గ్రంధాలయం వద్ద సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు సూరగాని బుజ్జి పూల మాల వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం కార్యదర్శి శ్రీను, రాంబాబు, సురేష్, అజయ్, కోటేశ్వరరావు, దుర్గారావు, నాగమల్లేశ్వరావు పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నున్నలో సుందరయ్య వర్థంతి సిపిఎం గ్రామ పార్టీ కార్యదర్శి గుంటక చిన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుందరయ్య చిత్ర పటానికి కలకోటి శ్రీనివాస రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ శివరామ్, సత్యనారాయణ రెడ్డి స్థానికులు పాల్గొన్నారు. **తిరువూరు :** సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీలో సుందరయ్య వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. అయన చిత్ర పటానికి సీనియర్ కార్యకర్త మాచీబోయిన లక్ష్మీనారాయణ పూలమామాలేసి నివాళులర్పించారు. కాలనీలోని మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి సుందరయ్యకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ సుందరయ్య జీవిత విశేషాలను, ప్రజా ఉద్యమంలో ఆయన త్యాగం గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, బుజ్జి తదితరులు గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, పి.శ్రీనివాసరావు, ఏ. రవి, తదితరులు పాల్గొన్నారు. పి.టీ.కొత్తూరులో, పాత తిరువూరులో సుందరయ్య వర్థంతిని పురస్కరించుకుని పార్టీ పతాకాన్ని సీనియర్ నేతలు ఎస్.నాగేశ్వరరెడ్డి, దురు సేటి కృష్ణమాచారి ఎగురవేశారు. **నందిగామ :** సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య 40వ వర్థంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. చందర్లపాడు సిపిఎం ఆఫీస్‌లో సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వేల్పుల ఏసోబు, శివమ్మ సీతారావమ్మ, ఉంద్దడ్ సాయిబ్ పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం స్థూపం వద్ద జెండాను మండల కమిటీ సభ్యులు గద్దల రామకృష్ణ ఎగరవేశారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆడిమిల్లి కిషోర్ సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు కార్యదర్శి ఎస్‌కె భాష. తాపీ వర్కర్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు సెక్రెటరీ పోతురాజు శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము మురళీకష్ణ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిర్వహించారు. సిపిఎం నాయకులు, ప్రజా సంఘాలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటాలకు నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు గేయాలతో జోహార్లర్పించారు. ప్రజా ప్రతినిధిగా ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఎండాలో చూపించిన సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నాయకులు సూచించారు.

గంపలగూడెంలో...

ఇబ్రహీంపట్నంలో ...

జగ్గయ్యపేటలో ....

మైలవరంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన ...

విస్సన్నపేటలో...

వత్సవాయిలో మజ్జిగ పంపిణీ చేస్తూ...

విజయవాడ రూరల్‌లో

వీరులపాడులో...

తిరువూరులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

రెడ్డిగూడెంలో నివాళులర్పించి మాట్లాడుతున్న రాధాకృష్ణారెడ్డి

నందిగామలో....

ఎ.కొండూరుల సుందరయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

క్రీడా మైదానానికి ఆధునిక హంగులు

సిద్ధమైన వాకింగ్ ట్రాక్

ప్రజాశక్తి-గన్నవరం: ఒకప్పుడు పిచ్చి మొక్కలు, పందుల సంచారంతో అపరిశుభ్రంగా, రాత్రి వేళలో మందు బాబులకు అడ్డాగా ఉండే గన్నవరంలోని జిల్లా పరి షత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ఆధునిక హంగులను సంతరించుకుంది. వాకర్స్ సమష్టి కషితో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం ఫలితంగా నూతన వాకింగ్ ట్రాక్, ఇసుక ట్రాక్, ఓపెన్ జిమ్, ఎల్డీ లైటింగ్ వ్యవస్థ, క్రీడా పరికరాలు, బోర్ అందుబాటులోకి వచ్చాయి. దీంతో క్రీడా ప్రాంగణం వాకర్లకు, క్రీడాకారులతో సందడిగా మారింది. ఆరోగ్యకరమైన వాతావరణంలో వాకింగ్ చేసేందుకు ప్రతి రోజు 300 మంది వస్తున్నారు. అంతే కాకుండా క్రీడలు ఆడేందుకు విద్యార్థులు. యువతతో పాటు పిల్లలతో ఆహ్లాదంగా గడిపేందుకు కుటుంబాలు సైతం తరలివస్తున్నారు. స్కూళ్ళు, కాలేజీలకు సెలవులు కావడంతో పిల్లలు ఆడుకోవడానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఫలితంగా గతంలో కళావిహీనంగా ఉన్న క్రీడా ప్రాంగణం పూర్వ వైభవం సంతరించుకోవడంతో పాటు ప్రజలకు ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పంచుతుంది.

నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఉన్న ఈ క్రీడా మైదానానికి ఘన చరిత్ర ఉంది. గతంలో ఇక్కడ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు కూడా జరిగాయి. ఎంతో మంది ఈ ప్రాం త క్రీడాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధిం చారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2008లో ఈ గ్రౌండ్లో గ్యాలరీ నిర్మాణం చేసింది. అనంతరం నిర్వహణా లోపం కారణంగా క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది.

క్రీడా మైదానం అభివృద్ధికి వాకర్స్ అసోసియేషన్ నడుం బిగించింది. పిచ్చి మొక్కలతో నిండిపోయిన గ్రౌండ్ను శుభ్రం చేశారు. వాకర్స్, దాతల సహకారంతో లక్షలాది రూపాయలు వెచ్చించి వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేశారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ ఎల్డీ లైట్లను ఏర్పాటు చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేవీఆర్ కిశోర్ నేతత్వం లోని నూతన కార్యవర్గం క్రీడా ప్రాంగణం రూపురే ఖలను మార్చింది. గ్యాలరీ కింద ఏర్పాటు చేసిన అసోసియేషన్ కార్యాలయాన్ని ఆధునీకరించడంతో పాటు పక్కనే ఉన్న గంగానమ్మ దిమ్మను, వాకర్స్ కూర్చునేందుకు వీలుగా బెడ్ టైల్స్ నిర్మాణం చేశారు. ఎంపీ నిధులతో గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ కు సుమారు రూ.5.50 లక్షలు వెచ్చించి బెడ్ కాంక్రీట్, టైల్స్, విద్యుత్ దీపాలు, పెయిం టింగ్స్, చుట్టూ రక్షణగా ఐరన్ మెష్ను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు లక్షల రూపాయలతో రక్షిత మంచినీటి బోర్డును ఏర్పాటు చేశారు. వాకింగ్ ట్రాక్ నూతన హంగులు అద్దారు.

అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం

కెవిఆర్ కిషోర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

దాతలు, వాకర్ల సహకారంతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా వందలాదిమంది వాకర్లు రోజూ మైదానంలో వాకింగ్ చేస్తున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వాలీబాల్. షటిల్ కోర్టులను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా వాలీబాల్ క్లబ్ను ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇస్తూ ఔత్సాహకులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి నెల క్రీడా ప్రాంగణం నిర్వహణ, పిచ్చిమొక్కలు నిర్మూలనకు మందులు చల్లిస్తూ వేలాది. రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇప్పటి వరకు గ్రౌండ్ లో సదుపాయాల కల్పన, నిర్వహణ నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చు అయింది. గతంతో పోల్చితే వాకింగ్, వ్యాయామం, ఆటలు ఆడుకునేందుకు పెద్ద సంఖ్యలో జనం గ్రౌండ్కు వస్తున్నారు. ప్రజలందరి మేలు కోసం వాకర్స్ అసోసియేషన్ ద్వారా క్రీడా ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, బోర్ వంటి సదుపాయలను అందుబాటులోకి తీసుకువచ్చాం.

గుర్రపుడెక్క తొలగింపునకు నిధులు మంజూరు : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: నియోజకవర్గంలోని పంట కాలవల్లో తూటు కాడ గుర్రపు డెక్క తొలగించే పనులకు రూ.2 కోట్ల 25 లక్షల 9 వేల నిధులు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ పనుల్లో భాగంగా విడుదలైన నిధుల వివరాలను వివరించారు. ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని కేఈబీ కెనాల్ పరిధిలో ఆరు పనులకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో పది పనులకు, సాగునీటి సంఘాల పరిధిలో 33 పనులకు, ఇంకా పలు చోట్ల పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని సూచించారు. రైతులు కూడా శ్రద్ధ చూపాలని కోరారు.

చిరుజల్లులతో చల్లబడ్డ దివిసీమ

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఎండవేడికి అల్లాడిన దివిసీమ వాసులు గత రెండు రోజుల నుండి కురుస్తున్న చిరుజల్లులతో సేద తీరారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో ఈదురు గాలులు మబ్బులతో వాతావరణం చల్లబడటంతో పాటు వర్షపు జల్లులు కూడా కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించినట్లు అయింది.

అవనిగడ్డ ఉపసర్పంచ్‌గా మల్లీశ్వరి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా 17వ వార్డు సభ్యురాలు మురుగుడు మల్లేశ్వరుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఘంటసాల ఈవోపీఆర్డి వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారిగా గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో మల్లీశ్వరిని పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గాజుల జయగోపాల్ ప్రతిపాదించగా మరో మాజీ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ బలపరచడంతో మిగిలిన సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గ్రామపంచాయతీకి 20 మంది పాలకవర్గ సభ్యులకు 14 మంది హాజరు కాగా ఇరువురు జనసేన సభ్యులు నలుగురు వైసీపీ సభ్యులు గైరాజరయ్యారు. అవనిగడ్డ పంచాయతీలో వైసిపి పాలకపక్షం కొనసాగుతుంది. ఒప్పందంలో భాగంగా ఉపసర్పంచ్లుగా గాజుల గోపి, కోడూరు సత్యనారాయణ రెండేళ్ల చొప్పున బాధ్యతలు నిర్వహించారు. అయితే ఆఖరి ఏడాది మరొకరికి అవకాశం ఇవ్వాలన్న క్రమంలో వారి మధ్యన ఏకాభిప్రాయం కుదరక పోటీ పెరగడంతో ఆదివారం వైసీపీ కార్యాలయం వద్ద లాటరీ పద్ధతిలో అభ్యర్థిని ఎంపిక చేశారు. 17వ వార్డు సభ్యురాలు మల్లేశ్వరి పేరు రావడంతో పాలకవర్గ సభ్యులంతా ఆమోదం తెలపడంతో సోమవారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపసర్పంచి ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్‌గా ఎంపికైన మల్లేశ్వరి చేత ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మల్లేశ్వరిని శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మల్లీశ్వరిని సత్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు

అర్జీలు స్వీకరించిన ఎస్పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను నిశితంగా విని, వారి సమస్య ఆధారంగా సంబంధిత పోలీసు అధికారులకు ఆఫిర్యాదులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

సంస్థాగత నిర్మాణమే టిడిపికి బలం

మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కోటి సభ్యత్వాలతో ప్రపంచంలో ఎక్కడా లేని రికార్డులు కలిగిన ఏకైక పార్టీ టిడిపి మాత్రమేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పెడన టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మినీ మహానాడు వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నందమూరి తారకరామారావు చేపట్టిన సంస్థాగత నిర్మాణం కారణంగా 42 సంవత్సరాల పాటు పార్టీ చెక్కు చెదరకుండా నిలబడిందన్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో కుటుంబ సాధికార సమితులు చేసిన పోరాటం మరచిపోలేనిదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం సాధించుకునే దిశగా కుటుంబ సాధికార సమితుల నియామకం చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి ముందుకు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బుల్లయ్య, పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు, పెడన నియోజవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మోపిదేవి: అవనిగడ్డ నియోజకవర్గ మినీ మహానాడు మోపిదేవిలోని జాతీయ రహదారి పక్కన జరిగింది. ఈ మహానాడుకు భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి నాయకులు ఏర్పాటు చేసిన కబడ్డీ, ఎడ్ల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. సభలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్, కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ టిడిపి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటలు పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కబడ్డీ పోటీలను మోపిదేవి మాజీ సర్పంచ్, మాజీ చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ రావి నాగేశ్వరావు ప్రారంభించారు. కబడ్డీ ఆడి అందరి దృష్టికి ఆకర్షించారు.

మినీ మహానాడులో మాట్లాడుతున్న మంత్రి కొల్లు

బహుమతులు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళం యువత ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్ ఆఖరి రోజు ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, తెలుగురావుపాలెం మాజీ సర్పంచ్ ఆరుంబాక రవి, హాచియా, కొల్లిపర అర్జునరావు, పిన్నమనేని దినేష్, జీళ్ళ శ్రీనివాస్ లు తదితరులు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీ మరియు షీల్డ్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. గ్రామంలో ఉన్న యువత ముందుకు వచ్చి క్రీడలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు.

బస్సు సక్రమంగా రాకపోవడంతో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విజయవాడ నుంచి 333జి ఆర్టీసీ బస్ సర్వీస్ సక్రమంగా రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత కొద్దిరోజులుగా గుడ్లవల్లేరు నుండి అడ్డాడ, పామర్రు మీదుగా విజయవాడ వెళ్లే బస్సు సర్వీస్ లు సక్రమంగా రాకపోవడం జరుగుతుంది. సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు రావలసిన బస్సు ఐదు గంటలైనా రాకపోవడంతో మహిళలు, వద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎంత సమయం బస్టాండ్ వద్ద వేచి చూసిన బస్సు రాకపోవడంతో ఆటోల ద్వారా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనితో ఆర్టీసీ ఆదాయానికి నష్టం ఏర్పడింది. కొత్తగా వచ్చిన ఆర్టీసీ సిబ్బంది విటిఎస్ యాప్ నిర్వహణను నిలుపుదల చేయడంతో కొంతమంది ఉద్యోగులు ఆ బస్సు వస్తుందో లేదో అనే అయోమయ పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. గత కొద్దిరోజులుగా ఇలాంటి ఇబ్బందులు గురవుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. ఇప్పటికైనా బస్ సర్వీసును సక్రమంగా నిర్వహించాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: బండారుగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్ కోటే ఏసుపాదం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ కోటే అశోక్‌కుమార్ వృద్ధులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతా శ్రీనివాసరావు, అబ్దుల్ బారి, బర్రె లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

శిష్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి



ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శిష్టా దత్తాత్రేయులు (69) ఆకస్మిక మృతిచెందారు. హైదరాబాదులో ఆదివారం రాత్రి తొమ్మిది గంటలకు తీవ్ర గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రజల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని స్థానిక రాజేంద్రనగర్లోని ఆయన స్వగహంలో ఉంచారు. శిష్టా ఆకస్మిక మతి పట్ల పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం గుడివాడలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాజధాని ముఖద్వారంగా మూలపాడు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అమరావతి రాజధానికి తలమానికంగా ముఖ ద్వారం మూలపాడులో పనులు మొదలు పెట్టడానికి సన్నహాలు జరుగు తున్నాయి. భూసార పరీక్షలతో ప్రారంభం కావడంతో ముఖద్వారం నిర్మాణం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూలపాడు గ్రామానికి చేరుకున్న భూసార పరీక్షల సిబ్బంది పలుచోట్ల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతం అభివృద్ధి దిశగా పయనించడానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం ఈ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని చర్చ జరుగుతోంది.

అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో విజయవంతంగా చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ కేన్సర్ హాస్పిటల్ నెట్‌వర్క్ అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఒఐ), 61 ఏళ్ల రోగి వట్టివేల ఆదినారాయణకు విజయవంతంగా చికిత్స అందిం చిందని డాక్టర్ ఫణీంద్ర కుమార్ నాగిశెట్టి తెలి పారు. నగరం లోని హాస్పి టల్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో వివరాలు తెలి పారు. ఈ రోగికి థైమోమాతో కూడిన మస్తీనియా గ్రావిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఇది థైమస్ గ్రంథి (ఛాతీలో, రొమ్ము ఎముక వెనుక, గుండె పైన ఉంది)లోని కణితితో సంబంధం ఉన్న అరుదైన ఆటో ఇమ్యూన్ రుగ్మత అన్నారు. ఈ పరిస్థితికి కీలకమైన సూచికలుగా వాలిపోతున్న కనురెప్పలు, బల్బార్ లక్షణాలు, మింగటంలో ఇబ్బంది వంటి లక్షణాలు అతనికి ఉన్నాయి. అన్నారు. రైట్ వీడియో-అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ, థైమెక్టమీ అనే మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ ప్రక్రియను రోగి చేయించుకున్నాడని తెలిపారు. ఈ అధునాతన సాంకేతికత రోగికి కనీస అసౌకర్యంతో థైమోమాను ఖచ్చితంగా తొలగించేలా చేసిందని, వేగంగా కోలుకోవడంలోనూ సహాయపడిందని తెలిపారు.

వివిధ విభాగాల బాధ్యులతో దుర్గగుడి ఇఒ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో ప్రోటోకాల్ విధానం, ఆర్జిత సేవలు, దర్శనం ఏర్పాటు మెరుగుదల, ప్రజా రవాణా, తాగునీరు, వివిధ సౌకర్యాల కల్పనపై ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ సోమవారం సాయంత్రం వివిధ విభాగాల బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ నిర్వహించిన సమావేశంలో నిర్దేశం చేసిన అంశాలను సిబ్బందికి వివరించారు. యాత్రికుల సంతృప్తస్థాయి పెంచడం, గౌరవంగా మెలగడం, సాంకేతిక ఉపయోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించడం గురించి, విభాగాల నుండి అంశాల వారీగా వివరాలు తెలుసుకుని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇఇ కోటేశ్వరరావు, ఏఈవోలు పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్ బాబు,జె. శ్రీనివాసం తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి సిబ్బందితో మాట్లాడుతున్న ఇఒ శీనా నాయక్

పేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలు స్వీకరించిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ సంక్షేమం, అభివృద్ధిలోనూ జిల్లాను నెంబర్ 1గా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేట బి.కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నందిగామ డివిజన్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం విజయవాడలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, అయితే వేసవి నేపథ్యంలోనూ, డివిజన్ స్థాయిలో కూడా ప్రణాళిక ప్రకారం జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 461 అర్జీలు స్వీకరించగా వీటిలో నందిగామ మండలానికి చెందినవి 38, చందర్లపాడు నుంచి 8, వీరుల్లపాడు నుంచి 4, కంచికచర్ల నుంచి 8, పెనుగంచిప్రోలు నుంచి 56, వత్సవాయి నుంచి 44, జగ్గయ్యపేట మండలం నుంచి 222 అర్జీలు రాగా మిగిలినవి ఇతర మండలాల నుంచి వచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు విజయవాడ వెళ్లనవసరం లేకుండా జగ్గయ్యపేటలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలం మంజూరు, ఉపాధి కల్పన తదితరాలపై ప్రజలు అర్జీలు సమర్పించారన్నారు. గడువులోగా అర్జీలు పరిష్కరిస్తారని అన్నారు. అనంతరం బి కన్వెన్షన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద సృష్టి, వర్మీ కంపోస్ట్, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలని సిపిఎం వినతి

మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు కె.లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోట కృష్ణ, జై.వెంకటరావు ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశను కలిశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి ఇళ్ల స్థలాలను గండ్రాయి గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో ఇవ్వటం వలన అక్కడికి వెళ్ళటానికి లబ్ధిదారులు ఎవరు ఇష్టపడలేదని తక్షణమే షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ పార్కులో ఫార్మా కంపెనీల వల్ల వచ్చే కాలుష్యంతో సమీపంలోని శాంతినగర్ ప్రజలు పలురకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. భూగర్భ జలాలు సైతం కలుషితమై నీటిని కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. జూనియర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. టీచర్స్ కాలనీ ఎదురుగల శంకురెడ్డిపాలెంలో గత 50, 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలు తుప్పుపట్టి కూలటానికి సిద్ధంగా ఉన్నాయని తక్షణమే వాటి స్థానం మార్చాలని కోరారు. పాలేరు బ్రిడ్జి శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైవే బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదర్శ నేత సుందరయ్య

సినీ దర్శక నిర్మాత డాక్టర్ తమ్మారెడ్డి భరద్వాజ
బార్ హాలులో బిబిఎ, ఐలు ఆధ్వర్యాన వర్ధంతి సభ

సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సినీ దర్శక నిర్మాత డాక్టర్ తమ్మారెడ్డి భరద్వాజ, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : సుందరయ్య ఆదర్శ రాజకీయ నాయకుడని సినీ దర్శక నిర్మాత డాక్టర్ తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. నేటి రాజకీయ నాయకులు పది తరాలకు సరిపడా సంపాదించుకుంటుంటే, సుందరయ్య పది తరాలు బాగుపడాలని రాజకీయాలు చేశారని గుర్తుచేశారు. బెజవాడ బార్ అసోసియేషన్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యాన నగరంలోని బిబిఎ హాలులో సోమవారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.కె.బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి మాట్లాడుతూ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, తమ్మారెడ్డి సత్యనారాయణ వంటి నేతలెందరో తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి, ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని కొనియాడారు. ఆనాటి నాయకత్వ పోరాట పటిమను, సేవానిరతిని ప్రస్తుత రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకుని ప్రజా సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సుందయ్య జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఏనాడో తన పేరు చివరన ఉన్న కులాన్ని సుందరయ్య త్యజిస్తే, నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు కూడా కులవివక్షకు గురవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పార్లమెంటుకు, అసెంబ్లీకి నిరాడంబరంగా సైకిల్‌పై వెళ్ళిన సుందరయ్య తన అద్భుత పరిశోధనాత్మక ప్రసంగాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేసేవారని గుర్తుచేశారు. సుందరయ్యతో తనకు ఉన్న అనుబంధాన్ని, ఆయన త్యాగాలు, జీవితం ఎంత ఆదర్శవంతమైనవో విశదీకరించారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపర దుర్గా శ్రీనివాసరావు మాట్లాడుతూ సుందరయ్య ప్రజా సమస్యలపై చట్ట సభల్లో చర్చలు జరిగే విధంగా ప్రసంగించేవారని, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు పోరాటాలు నడిపారని కొనియాడారు. బిబిఎ అధ్యక్షులు ఏ.కె.బాషా అధ్యక్షోపన్యాసం చేస్తూ సుందరయ్య గొప్ప త్యాగజీవి అని, నేటి సమాజం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. బిబిఎ ప్రధాన కార్యదర్శి కె.వి.రంగరావు సభకు స్వాగతం పలుకగా, సీనియర్ న్యాయవాది వడ్లమూడి రామకష్ణ అతిథులను సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో సుందరయ్య సేవా కేంద్రం ద్వారా కరోనా రోగుల కోసం సెంటర్ నిర్వహించిన మాకినేని బసవ పున్నయ్య కేంద్రం తరపున ప్రతినిధి క్రాంతిని, సుందరయ్య సేవా దళం ఏర్పాటు చేసి అనేక మంది కరోనా మృతులకు ధైర్యసాహసాలతో అంత్యక్రియలు నిర్వహించిన న్యాయవాది ఆవుల వెంకటరావు బందాన్ని సత్కరించారు. బిబిఎ సంయుక్త కార్యదర్శి గరిమెళ్ల వరాహ లక్ష్మీ వందన సమర్పణ చేశారు. బిబిఎ కార్యవర్గ సభ్యులు, ఐలు నాయకులు ఆలూరి సుధాకర్‌రావు, సి.వి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, వి.కోటేశ్వరరావు, బొమ్మసాని రవి, ఎన్.శ్యామ్ బాబు, యలమందయ్య, ఎన్.కోటబాబు, కె.క్రాంతి కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎఎస్ఎస్.రామ్ ప్రసాద్, శాకమూరి పూర్ణ చంద్రరావు, గెడ్డం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తలసీమియాపై అవగాహన అవసరం

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అవగాహన కల్పిస్తున్న పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తలసీమియా, సికిల్ సెల్ అనీమియా, హిమోఫీలియా వ్యాధులు జన్యుపరంగా వచ్చేవని, వీటిపై ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుణదల హయత్ ప్లేస్ హోటల్‌లో సోమవారం రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల శిక్షణ, అవగాహనా కార్యక్రమాన్ని నేషనల్ హెల్త్ మిషన్, హీమోఫోలియా సొసైటీ సంయుక్తంగా ఏర్పాటు చేశారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్ర స్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారని, దాదాపు 2,100 మంది తలసీమియాతో... ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుపరంగా వారసత్వంగా వస్తున్న వ్యాధి అని, దీనికి మందులు వాడుతూనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్త మార్పిడిని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స, మందులు అందిస్తోందన్నారు.

గిరిజన ప్రాంతాల్లో మేనరికాల వల్ల సికిల్ సెల్ ఎనీమియా వచ్చే అవకాశం ఉందని, దీనిపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. సికిల్ సెల్ అనీమియా తో ప్రాణాలు పోగొట్టుకోకుండా కాపాడాటం కోసం వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వ్యాధులపై అవగాహన కోసం ప్రచురించిన పోస్టర్లను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాక్స్ ఏపీడీ (ఇన్ చార్జ్) డాక్లర్. కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్. ప్రసన్న, స్టేట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. దేవి, హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎన్వీఎస్వీ ప్రసాద్, సికిల్ సెల్ ఎనీమియా నోడల్ ఆఫీసర్లు, 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లు, డాక్టర్. రామచంద్రరాజు, డాక్టర్ వైడీ రామారావు, వైద్యులు, తదితరలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.